# కాంగ్రెస్ పార్టీని

# బలోపేతం చేయండి

◆ ఏపీ పిసిసి కాంగ్రెస్ కమిటీ ప్రెసిడెంట్ వైయస్ షర్మిల



**అమలాపురం. అక్టోబర్27 ( నవభూమి ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రెసిడెంట్ వైయ స్ షర్మిలా రెడ్డి ఆధ్వర్యంలో విజయవాడ ఆంధ్ర రత్న భవనలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం జరిగినది . ఈ సమావేశంలో ఏపీ సి సి చీఫ్ వైఎస్ షర్మిల రెడ్డి జిల్లాలో . కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయండి ప్రజా వ్యతిరేక కార్యక్రమాలపై పోరాడాలని పిలిపి ఇచ్చారు. అనంతరం గ్రామస్థాయి. మండల స్థాయి .నియోజకవర్గ స్థాయి .జిల్లా స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని వారానికి రెండు సార్లు ప్రజా సమస్యలపై ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై గ్రామ స్థాయి మండల స్థాయిలో తప్పక కార్యక్రమాలు చేపట్టాలని ఎన్నికలు ఎప్పుడు వచ్చినా దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయం మేరకు కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయాలని కోనసీమ జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో నాయకులకు కార్యకర్తలకు దిశ దశ నిర్దేశించారు. అనంతరం. అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం తరపున వైఎస్ షర్మిల రెడ్డి కి అయిత బత్తుల సుభాషిని పుష్పగుచ్చాలతో అభినందనలు ఆమె తెలిపారు.

ఈ కార్యక్రమం లో అంబేద్కర్ కోనసీమ జిల్లా అద్యక్షులు కొండేటి చిట్టి బాబు . ఎ పి సిసి ఉపాధ్యక్షులు కొత్తూరి శ్రీనివాస్. రాష్ట ట్రైనింగ్ ప్రోగ్రాం చైర్మన్ జంగా గౌతం. అమలాపురం అసెంబ్లీ కోఆర్డినేటర్ అయితా బత్తుల సుభాషిని కుమార్ సింగ్. ఏఐసీసీ కోఆప్షన్ సభ్యులు యార్లగడ్డ రవీంద్ర. గడ్డం సురేష్ బాబు. కుడిపూడి శ్రీనివాస్. దామిశెట్టి జయ. సాధనాల సత్యనారాయణ. తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించాలి

## 17 ఏళ్లుగా ఎన్టీఆర్ వైద్య సేవ పథకంలో పనిచేస్తున్న ఉద్యోగులు





నవభూమి
జిల్లా అనుబంధం
11 జనవరి,2024 గురువారం | పేజీలు:5
www.epaper.navabhoomi.in


## ఎటపాక మండలంలో తెలుగుదేశం పార్టీ

# సభ్యత నమోదు కార్యక్రమం




**ఎటపాక-నవభూమి న్యూస్** :ఎటపాక మండలం నెల్లిపాక గ్రామంలోనీ పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ సభ్యత నమోదు కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ సభ్యులు మువ్వ శ్రీను వాస్,ఎటపాక మండల అధ్యక్షులు పుట్టి రమేష్ బాబు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా తెలుగుదేశం పార్టీ 43 సంవత్సరాలుగా కార్యకర్తలకు అండగా ఉంటూ కార్యకర్తల సంక్షేమం కోసం సభ్యత నమోదు కార్యక్రమం చేపట్టి కార్యకర్తలకు ఎటువంటి ఆపద వచ్చిన, ప్రమాదం జరిగిన కార్యకర్త కుటుంబాన్ని ఆదుకోవటం లక్ష్యంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం మొదలుపెట్టడం జరిగిందని, గతంలో 100 రూపాయలు తో సభ్యత్వ చేసుకుంటే రెండు లక్షలు ప్రమాద బీమా వర్తించేదని, ప్రస్తుతం 100 రూపాయలతో సభ్యత్వం చేసుకుంటే ప్రమాద బీమాను 5 లక్షల వరకు పెంచిందని, అదనంగా 10 వేల రూపాయలు దహన సంస్కరణ కార్యక్రమాలకు తెలుగుదేశం పార్టీ అందిస్తుందని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అందరూ కూడా సభ్యత నమోదు విధిగా చేసుకోవాలని ప్రతి ఒక్కరికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గోడేటి రవికుమార్, సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు, నెల్లిపాక సర్పంచ్ కొరసా భద్రమ్మ, ఎంపిటిసి పాయ దేవి, తెలుగు యువత అధ్యక్షులు మధు, ఎస్టీ సెల్ అధ్యక్షులు కనితి మధు, గుప్తా వెంకన్న, ధర్మనాయక్, పెద్దినేని వెంకటేశ్వర్లు, ఎక్స్ ఎంపీటీసీ సింహాద్రి, గొల్లపెల్లి అప్పలస్వామి, మండల ప్రధాన కార్యదర్శి ఎస్సీ సెల్ కార్యదర్శి పసుపులేటి రాంబాబు, తెలుగు యువత దాడి ప్రవీణ్, ముత్యాలు, బిసి సెల్ ఉండేటి రమేషు, ఉండేటి ఎంకన్న, ఏడుకొండలు, బానోత్ సౌమ్య, లావుడియా శంకర్, బానోతు రాంబాబు, సోయ రాజు, బొల్లా రమేష్, ముత్తయ్య, తుర్రల సూర్యం తదితరులు పాల్గొన్నారు.



## పోతునూరులో తెలుగుదేశం పార్టీ సభ్యత్వాల నమోదు కార్యక్రమం ప్రారంభం



**దెందులూరు అక్టోబర్ 26 నవభూమి** దేశంలోనే ఏ రాజకీయ పార్టీకి లేనివిధంగా తెలుగుదేశం పార్టీకి 25 లక్షల మంది కార్యకర్తలు ఉన్నారని బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమం కోసం మాత్రమే తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం పని చేస్తుందని తెలుగుదేశం పార్టీ పోతునూరు గ్రామ అధ్యక్షులు కోనేరు సురేష్ బాబు బాబి. పార్టీ కార్యదర్శి నున్న లక్ష్మణ్. ఎన్టీఆర్ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అభిమాన సంఘం అధ్యక్షులు బొడ్డేటి మోహన్ బాబు అన్నారు. శనివారం దెందులూరు మండలం పోతునూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో 2024 సంవత్సరానికి సంబంధించి తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని దెందులూరు మండల అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు. నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మోతుకూరి నాని బాబు. పార్టీ నాయకులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పోతునూరు గ్రామ పార్టీ ప్రముఖులు కొత్త సాంబశివరావుకు పార్టీ అధ్యక్ష కార్యదర్శులు కోనేరు సురేష్ బాబి. నున్న లక్ష్మణ్ బాబు లు తెలుగుదేశం పార్టీ సభ్యత్వను అందించారు. మాజీ ఎంపీటీసీ తలారి ధన్య కుమార్. చలసాని రాంబాబు. లంక అప్పారావు. తెలుగు యువత నాయకులు జక్కుల ఆశాబాబు. రైతు సంఘం నేత గండి రాజా. బీసీ నాయకులు డొక్కు వెంకటేశ్వరరావు. ఉండ్రాజువరం బూత్ ఇంచార్జ్ బాయి రాంప్రసాద్ . తోట సురేష్ .టిడిపి నాయకులు కార్యకర్తలు ఉన్నారు

## అంగన్వాడి కేంద్ర్రాల్లో తాగునీటి సరఫరాకు ఏర్పాట్లు

**దెందులూరు అక్టోబర్ 26 నవభూమి** ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల్లో మరుగుదొడ్లను ఏర్పాటు చేసేందుకు 36వేల రూపాయలు. త్రాగునీటి ఏర్పాట్ల కోసం 17,000 రూపాయలను ప్రభుత్వం మంజూరు చేసి యుద్ధ ప్రాతిపదికన పనులను చేస్తున్నామని దెందులూరు మండలం గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారి (ఆర్డబ్ల్యూఎస్) ఏఈ చింతామనేని వర్మ అన్నారు. శనివారం దెందులూరు మండలం దెందులూరు గ్రామంలోని పెద్ద దళితవాడలోని అంగన్వాడీ కేంద్రంలో చిన్నారి పిల్లల కోసం త్రాగినీటి అవసరాల కోసం ఏర్పాటు చేయనున్న మంచినీటి పైపులైను వ్యక్తిగత మరుగుదొడ్లను ఆర్డబ్ల్యూఎస్ ఏఈ చింతమనేని వర్మ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు గీతా లక్ష్మీదేవి శ్రావణి లు పరిశీలించారు. ఈ సందర్భంగా వర్మ మాట్లాడుతూ దెందులూరు మండలంలోని దోసపాడు గ్రామం తో పాటు సోమవరపుపాడు .కొవ్వలి. చల్లపల్లి గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్లు మంచినీటి అవసరాల కోసం చర్యలను తీసుకోవడం జరిగిందని అన్నారు



### దీపావళి మందు గుండు సామగ్రి అమ్మేవారు

# తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలి

**దెందులూరు. అక్టోబరు, 26: నవభూమి** దీపావళి పండుగరోజున ఎటువంటి ప్రమాధాలు జరుగకుండా సంబంధిత గ్రామ రెవెన్యూ అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని దెందులూరు తాసిల్దార్ బి సుమతి గ్రామ రెవెన్యూ అధికారులకు సూచించారు. స్ధానిక తాసిల్దార్ కార్యాలయ సమావేశ మందిరంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ హేమ మాలిని. గ్రామ రెవెన్యూ అధికారులతో బాణాసంచా దుకాణాల అనుమతులు, భద్రతా చర్యలు, నిబంధనలు, అంశాలపై సమీక్షించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సహాలతో దీపావళి పండుగ నిర్వహించుకునేలా సంబంధిత శాఖలు మంచి సమన్వయంతో పనిచేయాలన్నారు. సుప్రీంకోర్టు, హైకోర్టు, ప్రభుత్వం జారీచేసిన విధి విధానాలకు అనుగుణంగా బాణాసంచా దుకాణాలు ఏర్పాటు చేయాలన్నారు. నిబంధనలు పక్కాగా పాటించాలని స్పష్టం చేశారు. టపాసుల విక్రయ దుకాణాదారులు సురక్షాపరమైన చర్యలు తీసుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. బాణాసంచా విక్రయ దుకాణాదారులతో తీసుకోవల్సిన జాగ్రత్తలపై సమావేశం నిర్వహించి చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామస్ధాయిలో పర్యవేక్షణ కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. బాణాసంచా తయారీ కేంద్రాలు, నిల్వచేసే గోడౌన్లు , విక్రయించే దుకాణాలకు అనుమతులు తప్పనిసరి అన్నారు. పోలీస్, అగ్నిమాపక శాఖ, విద్యుత్ శాఖల నిబంధనలు, జాగ్రత్తలను విధిగా పాటించాలన్నారు. బాణాసంచా సామాగ్రి తయారీ, నిల్వకేంద్రాలు నివాసాలకు నిర్ధేశించిన దూరంలో ఉండాలని పేర్కొన్నారు. అగ్నిప్రమాదాలు జరిగితే చేపట్టాల్సిన జాగ్రత్తలపై నిర్వాహకులకు అవగాహన కల్పించాలన్నారు. ఇందుకోసం మాక్ డ్రిల్ నిర్వహించాలని అధికారులకు సూచించారు. జన నివాసాలకు, విద్యా సంస్థలు, ఆసుపత్రులకుదూరంగా బాణాసంచా విక్రయాలు నిర్వహించాలన్నారు. ప్రతి దుకాణం వద్ద అగ్నినిరోధిక సిలిండర్లు, బక్కెట్లలో పొడి ఇసుక, నీరు అందుబాటులో ఉండాలని దుకాణాలు ఏర్పాటుచేసే మైదానంతోపాటు ఇతర ప్రాంతాల్లో



ఏర్పాటుచేసే చోటా, రెండు ప్రవేశ మార్గాలు ఉండేలా చూడాలన్నారు. దుకాణాల మధ్య 3 మీటర్ల దూరం పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు బాణాసంచా వినియోగం నిషిద్ధమని స్పష్టం చేశారు. బాణాసంచా వినియోగంలో ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా ఉండకూడదన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్ ఇన్స్పెక్టర్లు దీపావళి పండుగ సందర్భంగా సామగ్రి అమ్మేనిర్వాహకులు పాల్గొన్నారు

### మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీని

# వెంటనే అమలు చేయాలి

### కాంగ్రెస్‌పార్టీ జిల్లాఅధ్యక్షులు బొర్రా కిరణ్

**మైలవరం. నవభూమి** మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీని వెంటనే అమలు చేయాలని ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొర్రా కిరణ్ డిమాండ్ చేశారు. కూటమి, తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం గత ఎన్నికల సందర్భంగా సూపర్ సిక్స్ పథకాలు ఇస్తామని చెప్పిందని నేటికీ ఏ ఒక్క హామీని అమలు చేయలేదని నిరసిస్తూ శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ బస్టాండు వద్ద పోస్ట్ కార్డు ఉద్యమాన్ని చేపట్టారు. అనంతరం మైలవరం నుండి విజయవాడ వెళ్లే బస్సులో నాయకులతో కలిసి మహిళలతో మాట్లాడుతూ కొండపల్లి వరకు ప్రయాణించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో కూటమి ప్రభుత్వంమహిళల ఓట్లతో అధికారంలోకి వచ్చిందని మహిళలకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సూపర్ సిక్స్ పథకాలు అంటూ ప్రజలను మోసం చేసిన ఈ ప్రభుత్వానికి ప్రజలే తగిన విధంగా బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి పోతురాజు ఏసుదాసు, నాయకులు గొంది సురేష్, సేలంరామకృష్ణ, దోసపాటి గిరి కుమార్, పిట్టల నాగేశ్వరరావు, అన్నవరపు దుర్గారావు, అక్కల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. చలో విజయవాడ సభను జయప్రదం చేయండి. నవ భూమిమైలవరం. నవంబర్ 1న విజయవాడలో జరిగే ఎమ్మార్పీఎస్ సభను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ యువసేన జిల్లా అధ్యక్షులు ఇంకొల్లు జమలయ్య శుక్రవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. రిజర్వేషన్ల వర్గీకరణ ప్రక్రియ పూర్తి అయ్యేవరకు అన్ని రకాల ఉద్యోగాలు నియామకాలను, వృత్తి విద్య అడ్మిషన్ల ప్రవేశాలను భర్తీ చేయరాదన్నారు. వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి ఎస్సీ కులాల్లో సంచార, అర్ధసంచార స్థిర జీవితం కలిగిన కులాలు ఎన్నో ఉన్నాయని 2011 జనాభా లెక్కల ఆధారంగా రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు వర్గీకరణ ప్రక్రియను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

# ప్రతి ఒక్కరు టీడీపీ సభ్యత్వ తీసుకోవాలి

### ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ

**నవభుమి - బాపట్ల** : మండలంలోని జమ్ములపాలెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ప్రారంభించి నియోజకవర్గంలో మొదటి శాశ్వత సభ్యత్వం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వాన్ని తీసుకోవాలని కోరారు. టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతం చేయాలని, కార్యకర్తల కోసం సంక్షేమ నిధిని ఏర్పాటు చేసిన మొదటి పార్టీ టీడీపీ అని అన్నారు. జిల్లాలో అత్యధిక సభ్యత్వాలు నమోదు లక్ష్యంగా పని చేయాలనీ కోరారు. కేవలం రూ. 100లకే పార్టీ సభ్యత్వం అని, సభ్యత్వం పొందిన వారికి ప్రమాద బీమాను రూ. 1లక్ష రుపాయలు నుంచి 5 లక్షలకు పెంచారన్నారు. అంతే కాకుండా సాధారణ మరణం పొందిన వారికి రూ. 10వేలు దహన సంస్కార ఖర్చులకు ఇస్తామన్నారు. కేంద్రంలో మోడీ సహకారంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, సారథ్యంలో రాష్ట్రం అన్నీ రంగాలలో అభివృద్ధి చెందుతుందన్నారు. పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. పార్టీ సభ్యత్వం ఉన్నవారు ప్రతి ఒక్కరు కూడా మీ యొక్క కార్డును రెవెన్యూ చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడిపి జిల్లా అధ్యక్షులు సలగల రాజశేఖర్ బాబు, నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివసాంబి రెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాతా జయప్రకాష్ నారాయణ, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముక్కామల సాంబశివరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు కరణం యజ్ఞేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



నవభూమి



## దెందులూరు గ్రామపంచాయతీ ఇంచార్జ్ కార్యదర్శిగా అనుష



**దెందులూరు అక్టోబర్ 26 నవభూమి** నియోజకవర్గ ముఖ్య కేంద్రమైన దెందులూరు గ్రామపంచాయతీ ఇన్చార్జి కార్యదర్శిగా ఎం అనూష ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పంచాయతీ కార్యదర్శిగా పనిచేసిన శ్రీనివాస్ చౌదరి వేల్పుచర్ల గ్రామపంచాయతీకి బదిలీపై వెళ్లడంతో వట్లూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో పనిచేస్తున్న ఎం అనూష బదిలీలో భాగంగా దెందులూరు గ్రామపంచాయతీ ఇన్చార్జి కార్యదర్శిగా బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా అనూష మాట్లాడుతూ దెందులూరు గ్రామ పంచాయతీని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడంతో పాటు దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ఆదేశాలతో పాటు .ప్రభుత్వాలు లక్ష్యాలకు అనుగుణంగా పారిశుద్ధ్యం త్రాగునీరు తదితర సమస్యల పరిష్కారానికి చిత్త శుద్ధితో పని చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా పంచాయతీ ఇంచార్జ్ కార్యదర్శి అనూష గ్రామ సర్పంచ్ తోట ఏసమ్మ. తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ గారపాటి కొండయ్య చౌదరి. గ్రామ టిడిపి అధ్యక్షుడు ఇప్పిలి వెంకటేశ్వరరావు. ఎంపిటిసి పెనుబోయిన శేషారత్నం. విద్యార్థి భాగం ఏలూరు పార్లమెంట్ అధ్యక్షుడు పెనుబోయిన మహేష్ యాదవ్ తో పాటు పలువురు టిడిపి నేతలను అనూష మర్యాదపూర్వకంగా కలిసి బాధ్యతలు చేపట్టారు

## దెందులూరులో భగవద్గీత పుస్తకాల పంపిణీ



**దెందులూరు అక్టోబర్ 26 నవభూమి** తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్తులి వారి ఆధ్వర్యంలో లిదెందులూరు రామదండులి సమక్షంలో సుమారు లి1000 భగవద్గీతలి పుస్తకాలను గారపాటి హైమావతి దేవి జిల్లా పరిషత్ హై స్కూల్ ,మండల ప్రజా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, ప్రజ్ఞా పబ్లిక్ స్కూల్ లోని విద్యార్థులకు పుస్తకాలు పంచిపెట్టి విద్యార్థులకు హిందువుల యొక్క మూల గ్రంథం భగవద్గీత అని, భగవద్గీత యొక్క ప్రాధాన్యత, భగవద్గీత శ్లోకాలు చదవడం వలన వారికి వచ్చే జ్ఞానము గురించి విద్యార్థులకు తెలియజేయడం జరిగిందని దెందులూరు విజయ నగేష్ నర్సింగ్ కాలేజ్ కరెస్పాండెంట్ సుగిశెట్టి నూకరాజు తెలిపారు. ప్రతిరోజు కనీసం ఒక శ్లోకాన్ని చదివి అర్థం చేసుకునీ మన జీవితానికి అన్వయించుకుని ఆచరిస్తే మన భవిష్యత్తు బాగుంటుందని తెలియజేయడం జరిగినదని అన్నారు.

## ఎటపాక తహశీల్దారును మర్యాదపూర్వకంగా కలిసిన సీపీఐ నాయకులు

**ఎటపాక నవభూమి న్యూస్** : ఎటపాక మండల తహశీల్దారుగా కారం సుబ్బారావు బాధ్యతలు చేపట్టారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కందుకూరి స్వర్ణ, మండల కార్యదర్శి ఎలిషాల నాగరాజు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువా కప్పి అభినందనలు తెలిపారు. అనంతరం తహశీల్దారు మాట్లాడుతూ మండల ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానన్నారు. అలాగే రెవెన్యూ సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.



### 17 ఏళ్లుగా ఎన్టీఆర్ వైద్య సేవ పథకంలో పనిచేస్తున్న ఉద్యోగుల

# సమస్యలు పరిష్కరించాలి

- రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 2500మంది ఉద్యోగులకి న్యాయం చేయాలి
- ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు తుష్టి జోగారావు

**కూనవరం నవభూమి న్యూస్** : డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ పథకంలో గత 17 సంవత్సరాలుగా ఫీల్డ్ లో పనిచేస్తున్న వైద్య మిత్రాలు, టీం లీడర్లు, జిల్లా మేనేజర్లు ,ఆఫీస్ అసోసియేట్లు మరియు జిల్లా మానిటరింగ్ యూనిట్ ఉద్యోగులు గా పనిచేస్తున్న వారికి కనీస వేతనాలు కూడా అందడం లేదని తెలిపారు.గత 17 సంవత్సరాలుగా రాష్ట్ర వ్యాప్తంగా ఈ పథకంలో సుమారు 2500 మంది వరకు ఉద్యోగులు ఉన్నారని వీరందరికీ న్యాయం చేయాలని అన్నారు. విరి సమస్యలు పరిష్కారం దిశగా వెళ్లడం లేదని తక్షణమే వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు తుష్టి జోగారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ 17 ఏళ్లుగా ఉద్యోగరీత్యా కొంతమంది ఇప్పటికే రిటైర్మెంట్ అయ్యారని, చాలా మంది సిబ్బంది రిటైర్మెంట్ వయసుకు దగ్గరలో ఉన్నారని, కనీసం వారికి ఎలాంటి ప్రయోజనాలు కూడా ప్రభుత్వం కల్పించే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పథకంలో పనిచేస్తున్న సిబ్బందికి , కనీసం సమాన పనికి సమాన వేతనం కూడా అందడం లేదని తెలిపారు. 17 ఏళ్లుగా అరకొర జీతాలతోనే తమ కుటుంబాలను పోషించుకుంటున్నారని తెలిపారు. ప్రభుత్వాలు మారిన ఈ ఉద్యోగులకు ఎలాంటి ప్రయోజనం ఉండడం లేదని తెలియజేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ పథకంలో పనిచేస్తున్న ఉద్యోగులకు కనీస వేతనం అమలు చేయడంతో పాటు వారి కనీస డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ పథకాన్ని ఇన్సూరెన్స్ విధానంలోకి మార్పు చేసిన ఈ పథకంలో పని చేస్తున్న ఉద్యోగులుకు 17 సంవత్సరాల సర్వీసుని పరిగణలోకి తీసుకొని కేడర్ కల్పించి సుప్రీం కోర్టు చెప్పిన విధంగా సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, ప్రభుత్వ కాంట్రాక్టు ఉద్యోగులుగా గుర్తించాలని, ట్రస్ట్ ఫీల్డ్ సిబ్బందికి నిర్వహించిన వన్ టైం ఎగ్జామును ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని, ఈ పథకంలో పనిచేస్తున్న ఉద్యోగులకు సీనియార్టీ ప్రకారం ప్రమోషన్ కల్పించాలని, చనిపోయిన ఉద్యోగులకు 15 లక్షలు




ఎక్స్గ్రేషియా ఇవ్వలని, రిటైర్మెంట్ అయిన ఉద్యోగులకు 10 లక్షల గ్రాడ్యూటి ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఈ నెల 29 నుంచి తమ డిమాండ్ల పరిష్కారం కోసం ఎన్టీఆర్ వైద్య సేవ పథకం ఉద్యోగులు చేస్తున్న సమ్మెకు తమ అసోసియేషన్ తరపున పూర్తి మద్దతు ఉంటుందని తక్షణమే ప్రభుత్వం వీరి సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ఉద్యోగులు డి సర్వేశ్వరరావు, పి సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

### మాడుగుల మండలాన్ని సమగ్ర

# అభివృద్ధి చేయాలి:సిపిఎం

- నూతన సిపిఎంకమిటీ ఏడుగురు సభ్యులతో ఎన్నిక
- మండల కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన
- ఇరట నరసింహ మూర్తి

**మాడుగుల అక్టోబర్ నవభూమి** మాడుగుల మండలాన్ని సమగ్ర అభివృద్ధి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి వెంకన్న డిమాండ్ చేసారు.శనివారం శంకరం గ్రామంలో సిపిఎం మండల మహాసభ మండల కార్యదర్శి ఇరట నరసింహమూర్తి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాడుగుల మండలాన్ని అన్ని విదాలుగా సమగ్రంగా అబివృద్ధి చేయాలని కోరారు.మండలం లోని అత్యధిక గిరిజన గ్రామాలు ఉన్నాయని వీటిని ఐదవ షెడ్యూల్డ్ లో చేర్చాలని డిమాండ్ చేసారు.పెద్దేరు ఎడమ కాలువ 4 %వాా% ద్వారా ఏడు గిరిజన గ్రామాలకు సాగునీరు అందిస్తామని, భూసేకరణ చేసి నేటికీ గిరిజనులకు సాగునీరు అందించ లెదన్నారు.ఉరకగెడ్డ పునరావాస గిరిజనులకు ఆర్ ఆర్ ప్యాకేజీ ద్వారా నష్టం పరిహారం చెల్లించాలని, మండలంలోని అన్ని గిరిజన గ్రామాలకు లింక్ రోడ్లు వేయాలని డిమాండ్ చేసారు.పోడు పారెస్టు భూములకు పట్టాలు ఇవ్వాలని ఉరలోవ కోండచుట్టు పట్టాలు ఇచ్చిన వారందరికీ అన్లైన్ ప్రక్రియ పూర్తి చేయాలని, గ్రానైట్ తవ్వకాలు వలన నష్టపోయిన గిరిజన గ్రామాలకు నష్ట పరిహారం చెల్లించాలని, రోడ్లు మంచి నీళ్ళు సౌకర్యం కల్పించాలని కోరారు.అసైన్డ్ చట్ట సవరణ చట్టాన్ని రద్దు చేసి అన్యక్రాంతం అయిన అసైన్డ్ భూములు తిరిగి పేదలకు అప్పిగించాలని ప్రతి ధళిత కుటుంబానికి మూడు ఎకారాలు భూమి ఇవ్వాలని ధళిత పేటలను అబివృద్ధి చేయాలని, జీడీ పిక్కలకు మద్దతు ధర ఇచ్చి ప్రభుత్వమే కోనుగోలు చేయాలని, మాడుగుల మీదుగా పాడేరు కు బస్సులు నడపాలని కోరారు.రాత్రిపూట మాడుగుల లో బస్సులు ఉండే విదంగా చర్యలు తీసుకోవాలని గవర్నమెంట్ ఐటిఐ పాలిటెక్నిక్, స్కీల్ డవలప్మెంట్ వంటి సెంటర్లు ఏర్పాటుచేయాలని డిమాండ్ చేసారు.అసంపూర్తిగా ఉన్న మాడుగుల ప్రభుత్వ ఆసుపత్రిని వెంటనే పూర్తి చేసి పేదలకు మెరుగైన వైద్యం అందించాలని, కాయగూరల రైతులకు రైతు బజారు ఏర్పాటు చేయాలని కోరారు.బి.సి , ఎస్టి హస్టల్స్ కు పక్కా భవనాలు నిర్మించాలని డిమాండ్ చేసారు.అనంతరం నూతన కమిటీ ఏడుగురు సభ్యులతో ఎన్నిక కాగా మండల కార్యదర్శిగా ఇరట నరసింహమూర్తి ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. ఈ కార్యక్రమం లో కె భవాని , ముర్వల జాని , సీతా వెంకటరావు , దాసు , మత్స్య రాజు , వంతల కేశవరావు , కోర్రా విజయ శాంతి అధిక సంఖ్య లో ప్రజలు పాల్గోన్నారు.



## వ్యవసాయం పట్ల మెలుకులు నేర్చుకోవాలి: జగదీష్



**అమలాపురం.. అక్టోబర్ (నవభూమి)** అమలాపురం శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ ఉన్నతమైన చదువులతో పాటు వ్యవసాయ రంగంపై దృష్టి కేంద్రీకృతం చేయాలని సాఫ్ట్వేర్ రంగంలో పనిచేస్తూ. ఉద్యోగ విరమణ చేసిన కోనసీమ వాసి కాంద్రేకుల జగదీష్ . పేర్కొన్నారు. కళాశాలలో ప్రిన్సిపల్ కే మనోహర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జగదీష్ చేతుల మీదుగా వ్యవసాయ అనుబంధ రంగాలలో శాస్త్రీయ పద్ధతిలో అభివృద్ధి చేయడానికి ఉపయోగపడుతున్న ఓ.డబ్ల్యు. డి.సి ద్రావణాన్ని ఈ సందర్భంగా పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు డాక్టర్ రాయుడు శ్రీరామచంద్రమూర్తి మాట్లాడుతూ ఏ ఉద్యోగం లేకపోయినా ఆదర్శ వంతంగా రైతుగా మారాలని ఆకాంక్షించారు. నేషనల్ అవార్డు గ్రహీత కరాటం ప్రవీణ్ మాట్లాడుతూ చదువుతోపాటు. వివిధ రకాల పంట ఉత్పత్తులతో లాభాలు గడించి వచ్చునని అన్నారు. వ్యవసాయ రంగంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న జెకె టీం ను ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం. విద్యార్థిని అధ్యాపక బృందం అభినందించింది. ఈ కార్యక్రమంలో చోడే జాన్ పాల్. యాలంగి వరప్రసాద్. ఏ రత్నవానీ . దివ్య.సంసోన్. కే శ్రావణ్ దిలీప్. స్నేహిత. సూర్య కుమారి.శ్రీనివాస్ శ్రీలక్ష్మి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## బుడమేరు వరద బాధితులకు ఆర్థిక సహాయం చేసిన కమ్మ వారి ఐక్య సేవా సమితి

**హనుమాన్ జంక్షన్-నవభూమి :** హనుమాన్ జంక్షన్ కు చెందిన కమ్మవారి ఐక్య సేవా సమితి ఆంధ్రప్రదేశ్ వారి ఆధ్వర్యంలో విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం కండ్రిక లో బుడమేరు వరదలలో సర్వస్వం కోల్పోయిన, సూర్యదేవర రాధా, కొడాలి స్వాతి, పెమ్మసాని నాగలక్ష్మి, నెల్లూరి పుష్పావతి, కాట్రగడ్డ కృష్ణ ప్రసాద్, పరుచూరి వనజ తదితర కుటుంబాలకు 80,016 రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ సందర్భంగా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పరుచూరి రామకృష్ణ మాట్లాడుతూ బుడమేరు వరద బాధితులకు గత నెలలో 200 కుటుంబాలకు వంట సామాగ్రి, మూడు రోజులు శిబిరాలలో భోజనం ఏర్పాటు, నిత్యవసర వస్తువులు కూరగాయలు, మందులు పంపిణీ చేసినట్లు తెలియజేశారు. సమితి కార్యవర్గ సభ్యులు పరుచూరి ప్రసాద్ మాట్లాడుతూ సమితి ద్వారా గత ఐదు సంవత్సరాలుగా ప్రతిభ కలిగిన నిరుపేద విద్యార్థులకు ఉన్నత విద్యకు ఆర్థిక సహాయం, నిరుపేదలకు వైద్య సహాయం అందజేస్తున్నట్లు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో సూర్యదేవర మురళి, నెల్లూరి వీరయ్య, బోయపాటి మహేశ్వరి, పరుచూరి సాంబశివరావు, గోల్డ్ షాప్ రాజేష్, పరుచూరి లక్ష్మి, తదితరులు పాల్గొన్నా





### 40 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీ ఎన్నో

# అద్భుత విజయాలను సాధించింది

- తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో
- రాష్ట్ర తెలుగుదేశం పార్టీ రైతు కార్యదర్శి వేములపల్లి శ్రీనివాసరావు



**హనుమాన్ జంక్షన్, అక్టోబర్ 26** : 40 వసంతాల తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా శనివారం బాపులపాడు మండలం వేలేరు గ్రామంలో పండుగ వాతావరణంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఉత్సాహంగా ఎంతోమంది పెద్దలు, యువకులు మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు. మామిడి తోరణాలతో, అరటి చెట్లతో, ఉత్సాహంగా పూజలు నిర్వహించి గ్రామ కన్వీనర్ అవిర్నేని భవాని శంకర్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామ అధ్యక్ష కార్యదర్శులు కాజా సురేష్, అంగడాల సీతారామస్వాములు ఎన్టీ రామారావు నిలువెత్తు విగ్రహానికి పూల మాలలు వేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు అయినటువంటి సమావేశంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ రైతు కార్యదర్శి వేములపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ మహానుభావుడు, ప్రతి ఇంటికి ఆత్మ బంధువైనటువంటి, ప్రత్యేకించి మెట్ట ప్రాంతానికి దేవుడు లాంటి వ్యక్తి నందమూరి తారక రామారావు. 40 వసంతాల తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని ఈరోజు ఎన్టీఆర్ భవన్ లో జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ప్రారంభించారు. పార్టీ కుటుంబ సభ్యులు అవ్వటం అనేది ఒక అదృష్టంగా భావిస్తాం. 40 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీ ఎన్నో అద్భుత విజయాలను సాధించింది. గ్రామాల యొక్క రూపు రేఖలను మార్చటంలో కానీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు పరుగులు పెట్టించడంలో, ప్రజల వద్దకు పాలన ద్వారా నాడు ఎన్టీఆర్ కృషి చేస్తే, ప్రతి సామాన్యుడి ముంగిట్లోకి అభివృద్ధిని, పరిపాలన్ని సంక్షేమాన్ని ముందుకు తీసుకుని వెళు తున్నటువంటి ఘనత చంద్రబాబు నాయుడు అని అన్నారు. వంద రూపాయలతో సభ్యత్వం పొందడం వలన ప్రమాద బీమా 5 లక్షల రూపాయలు పొందే అవకాశం ఉంది. ప్రమాధవశాత్తు మరణిస్తే అదే రోజున 10000 రూపాయలు మట్టి ఖర్చుల కింద అందజేస్తారు. అంతేకాకుండా ఈ సభ్యత్వం పొందిన వారికి చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు చేయటానికి కూడా ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. గతంలో 70 లక్షల మంది కార్యకర్తల సభ్యత్వం ఉన్నటువంటి తెలుగుదేశం పార్టీ, ఈసారి రెట్టింపు ఉత్సాహంతో కోటి మందికి పైగా సభ్యులుగా చేరతారని పార్టీ భావిస్తుంది. చంద్రబాబు నాయుడుని జైల్లో పెట్టి నిర్బంధం చేసినందుకు, లోకేష్ ని మరియు కార్యకర్తల్నీ కూడా ఇబ్బందులపాలు చేసినందుకు కసితో పని చేసినటువంటి ప్రతి కార్యకర్త కూడా పార్టీ అధికారం అధికారంలోకి రావడానికి జనసేన మరియు బిజెపితో సమన్వయం చేసుకుని 164 సీట్లు పెద్ద విజయాన్ని పొందారు. పోలవరం, అమరావతి, రైల్వే లైన్లు, రోడ్లు, విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రభుత్వ పరిధిలో ఉంచడానికి మరియు సంక్షేమ కార్యక్రమాల్ని పెద్ద ఎత్తున అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వ సహకారంతో తెలుగుదేశం పార్టీ మరింత విజయాలను సాధించాలని ఆశిద్దాం. ప్రతి కార్యకర్త మరియు ప్రజలు కూడా ఆభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములు అవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, మాజీ పార్టీ అధ్యక్షులు దోనవల్లి బాపారావు, గ్రామ పెద్దలు అవిర్నేని లక్ష్మణరావు, దోనవల్లి రామారావు, దోనవల్లి రామదాసు, యార్లగడ్డ సాంబశివరావు, దోనవల్లి వెంకటరత్నం, కోడూరు మోహన రావు, పోలగాని విజయకుమార్, వడ్లపూడి సురేష్, మహిళా అధ్యక్షురాలు వల్లూరి రాణి, తానంకి రాణి, పల్లగాని ఉష, పొట్లూరి రవీంద్ర, అంగడాల రామకృష్ణ, రాచప్రోలు సతీష్, వెలగ కృష్ణమోహన్, బుర్రే బసవరాజు, బాబి, గారపాటి హనుమంతరావు, షేక్ గౌస్, అబ్దుల్ ఆరిఫా , కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రాజెక్టుల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని వినతి

- కర్నూలుజిల్లా జలవనులశాఖ ఎస్ఈకి సాయిబాబా వినతి

**కౌత్ాళం, అక్టోబర్26(నవభూమి న్యూస్):** ప్రాజెక్టుల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కర్నూలు జిల్లా జలవనుల శాఖ ఎస్ఈకి తెలుగు రైతు సంఘం జిల్లా అధికార ప్రతినిధి సాయిబాబా విన్నవించారు. రాష్ట్రంలోనే అత్యంత వెనుకబడి ఉన్న జిల్లాలోని పశ్చిమ ప్రాంతం లో వలసల నివారణ , వ్యవసాయం అభివృద్ధికి , నీటి పారుదల ప్రాజెక్టుల నిర్మాణానికి అనేక సౌకర్యాలు ఉన్నాయని సాగునీటి వసతి ఉందని అందువల్ల ప్రాజెక్టుల నిర్మాణానికి జిల్లా నుండి అధికారులు ప్రత్యేకంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలుగు రైతు సంఘం జిల్లా అధికార ప్రతినిధి సాయిబాబా కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఈ మేరకు ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు ప్రత్యేకంగా వినతిపత్రం ఇవ్వడం జరిగిందని జిల్లాలోని సాగునీటి వసతిని అంచనా వేస్తూ డీపిఆర్ తయారు చేయాలని జిల్లా అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారని ఈ మేరకు శుక్రవారం కర్నూలు జిల్లా నీటిపారుల శాఖ ఎస్సీ బాలచంద్రారెడ్డిని కలసి ప్రత్యేకంగా వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు.రాష్ట్రంలో ఒక్క కర్నూలు పార్లమెంటులోని 7 నియోజకవర్గాలకు 150 టిఎంసి నీరు అవసరముండగా కేవలం 10 టిఎంసి నీరు మాత్రమే అందుతున్నదని, దీనివల్ల కర్నూలు జిల్లా రైతులు వ్యవసాయరంగంలో అధికంగా నష్టపోతున్నారు. దీంతో రైతులు కేవలం మెట్ట వంటలపై ఆధారపడడం వల్ల దిగుబడులు లేక వలసలు పోతున్నారు. కావున ఈ విషయంలో ప్రత్యేక దృష్టి పెట్టి రైతులను ఆదుకోవాలని కోరారు. ప్రతి సంవత్సరం సుమారు 200 టి.ఎం.సి వరదనీరు వృధాగా సముద్రంలో కలుస్తున్నాయని ఈ నీటిని వాడుకోవడానికి గుంతకల్



– బళ్ళారి రహదారిలో హగరి వద్ద ఒక ప్రాజెక్టు నిర్మించి గ్రావిటీ ద్వారా వేదవతి ప్రాజెక్టుకు అనుసంధానం చేసి 60 టి.ఎం.సి. నీటిని కర్నూలు జిల్లాకు కేటాయిస్తే సుమారు ఆరు లక్షల ఎకరాలకు నీటి సౌకర్యం ఏర్పడుతుందన్నారు.

## విధ్యార్ధులకు విజ్ఞానం పెంపొందించేందుకే ఓపెన్ హౌస్

### అడిషన్ ఎస్పీ విఠలేశ్వర్



**బాపట్ల-నవభూమి:** ఓపెన్ హౌస్ కార్యక్రమాల వలన విద్యార్థులకు విజ్ఞానం పెంపొందుతుందని, భవిష్యత్తులో చాలా ఉపయోగకరంగా ఉంటుందని జిల్లా అడిషనల్ ఎస్పి టి.పి. విటలేశ్వర్ తెలిపారు. పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ఏటా అక్టోబర్ 21 నుంచి 31వ తేదీ వరకు నిర్వహించే స్మారకోత్సవాలలో శనివారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయ ఆవరణలో పోలీస్ శాఖ వినియోగించే పరికరాల ప్రదర్శన కార్యక్రమాన్ని పోలీస్ అధికారులు నిర్వహించారు. అనంతరం అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ పోలీసులు విధులు ఎలా నిర్వహిస్తారు, విధులు నిర్వహించే సందర్భాలలో ఎటువంటి పరికరాలను ఉపయోగిస్తారు, ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి పోలీస్ శాఖలో ఉపయోగించే ఆయుధాలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని గురించి, విపత్కర పరిస్థితులు ఎదురైనప్పుడు శాంతి భద్రతలను పరిరక్షించడానికి పోలీసులు ఏ విధంగా కృషి చేస్తారు, పోలీస్ శాఖ అమలుపరుస్తున్న వివిధ కార్యక్రమాల గురించి కూలంకషంగా విద్యార్థులకు వివరించడం జరిగిందన్నారు. పోలీసుల విధులు, వారు వాడే ఆయుధాలు, పరికరాలు, బాధ్యతలు, శాంతిభద్ర నిర్వహణ తదితర అంశాలను విద్యార్థి దశలోనే తెలుసుకోడానికి "ఓపెన్ హౌస్" కార్యక్రమం దోహదపడుతుందన్నారు. ఇటువంటి కార్యక్రమాల వలన విద్యార్థిని, విద్యార్థులకు విజ్ఞానం పెరుగుతుందని, వారి భవిషత్తు స్ఫూర్తిదాయకంగా ఉంటుందన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని, క్రమశిక్షణ అలవర్చుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డి.ఎస్.పి చంద్ర మోహన్, ఎస్బి సిఐ నారాయణ, అడ్మిన్ ఆర్.ఐ మౌలుద్దీన్, వెల్ఫేయిర్ ఆర్.ఐ శ్రీనివాసరెడ్డి, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మోద కొండమ్మ అమ్మవారికి రెండు కేజీల వెండి ఆభరణాల అందజేత

**మాడుగుల అక్టోబర్ 26 నవభూమి** మాడుగుల : మండలం లోని ఎమ్.కోడూరు గ్రామ దేవత శ్రీ మోద కొండమ్మ అమ్మవారికి మాడుగుల గ్రామానికి చెందిన దాతలు శనివారం ఉదయం రెండు కేజీ ల వెండి ఆభరణాలు అమ్మవారికి విరాళంగా అందజేశారు.మాడుగుల గ్రామానికి చెందిన సాలూరు బాబా కృపానిది వారి భార్య భారతి దేవి మరియు వారి కుమారులు చైతన్య దీపక్ భార్య సృజన , రెండవ కుమారుడు శరత్ కిరణ్ లో ఆర్థిక సహాయం తో సుమారు 2 లక్షల 7 వేల రూపాయల తో వడ్డాణం మరియు హారం అభారణాలను గ్రామ సర్పంచ్ ఆలయ కమిటీ చైర్మన్ గొల్లవిల్లి సంజీవ రావు కి అందజేశారు. ఈ సందర్భంగా దాతలను ఆలయ కమిటీ చైర్మన్ గొల్లవిల్లి సంజీవరావు అభినందించారు. ఈ కార్యక్రమం లో సాగరం గ్రామానికి చెందిన గుంపాన అప్పల నాయుడు కుటుంబ సభ్యులు మరియు గెంజి జగదీష్ పడాల అప్పల నాయుడు తదితరులు పాల్గొన్నారు.





# దేశఅభివృద్ధి బిజెపి ప్రభుత్వంతోనే సాధ్యం

- ◆ కౌతాళానికి 100 పడకల హాస్పిటల్‌ను మంజూరు చేయిస్తా
- ◆ బిజెపి మండల విస్తృతస్థాయి సమావేశానికి ప్రతి ఒక్కరు హాజరు కావాలి
- ◆ హైకోర్టు సీనియర్ అడ్వకేట్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పురుషోత్తం రెడ్డి



**కౌతాళం, అక్టోబర్ 26(నవభూమిన్యూస్ ):** దేశ అభివృద్ధి బిజెపి ప్రభుత్వం తోనే సాధ్యమని, కౌతాళం కి 100 పడకల హాస్పిటల్ ను మంజూరు చేయిస్తానని హైకోర్టు సీనియర్ అడ్వకేట్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పురుషోత్తం రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రమైన భారతీయ జనతా పార్టీ కార్యాలయం%శ్రీశీ% శనివారం రోజున పాత్రికేయుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. మాట్లాడుతూ దేశం మొత్తం మీద బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం జరుగుతుందని అందులో భాగంగానే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కర్నూలు జిల్లా మరియు మంత్రాలయం నియోజకవర్గంలో ఎక్కువ శాతం సభ్యత్వ నమోదు చెయ్యాలని లక్ష్యంగా మరియు ముఖ్యంగా ప్రతి ఒక్కరూ దేశం అభివృద్ధి కోసం బిజెపి సభ్యత్వం తీసుకోవాలని అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దేశం మొత్తం మీద 20 కోట్ల మందితో సభ్యత్వాలు చేయాలని అదేవిధంగా బిజెపి ప్రభుత్వం 11 సంవత్సరాలు దేశ అభివృద్ధి కోసం పనిచేసింది రాబోయే రోజుల్లో కూడా దేశ అభివృద్ధి కోసం ప్రజల కోసం ఇంకా ఎన్నో సేవలు అందించేందుకు భారతీయ జనతా పార్టీ ముందుకు వెళుతుందని అన్నారు.మరియు ముఖ్యంగా కౌతాళం మండలానికి 100 పడకల హాస్పిటల్ ను శాంక్షన్ చేయిస్తానని ఇక్కడ ప్రజలు ఆరోగ్య సమస్యలతో ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని ఈ సమస్యలన్నిటిని బిజెపి ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ దృష్టికి తీసుకొని వెళ్లి ఆయనను కౌతాళం మండలానికి తీసుకొని వచ్చి వంద పడకల హాస్పిటల్ ను శాంక్షన్ చేయిస్తానని తెలిపారు.ఇంకా ఏమైనా సమస్యలుంటే మా దృష్టికి తీసుకొని రావాలని ఆ సమస్యలన్నిటిని పరిష్కరించే దిశగా మేము పనిచేస్తామని హైకోర్టు సీనియర్ అడ్వకేట్ మరియు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పురుషోత్తం రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నబి సబ్ మరియు బిజెపి మండల ఉపాధ్యక్షులు వెంకటరెడ్డి,బిజెపి మండల కార్యదర్శి రామచంద్ర మరియు బిజెపి నాయకులు ఎల్లయ్య మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలుగుదేశంపార్టీలో చేరండి..

# ఆదర్శరాజకీయాలలో భాగస్వాములుకండి

- ◆ విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



**సంతమాగులూరు, అక్టోబర్ 26 (నవభూమి)** తెలుగుదేశంపార్టీ ప్రతిష్టాత్మక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పిలుపునిచ్చారు.. సంతమాగులూరు మండలం పుట్టవారిపాలెం అతిథి గృహంలో శనివారం సభ్యత్వ నమోదు ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన మంత్రి మొదటగా 1లక్ష రూపాయలు కట్టి శాశ్వత సభ్యత్వాన్ని తీసుకున్నారు,ఈ సందర్భంగా తెలుగుదేశంపార్టీ సభ్యత్వ నమోదు మాత్రమే కాదు ఆపదలో తనని నమ్ముకున్న కుటుంబానికి అండగా నిలిచే బాధ్యత తో కూడిన సభ్యత్వమని అన్నారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ తెలుగువాడి ఆత్మగౌరవం కోసం అన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు గారు స్థాపించిన తెలుగుదేశంపార్టీ చంద్రబాబు నాయకత్వంలో 40 వసంతాలు దిగ్విజయంగా పూర్తి చేసుకోవడం జరిగిందని, అదేవిధంగా కార్యకర్తల సంక్షేమ సారధి ఐటీ శాఖ మంత్రి నారాలోకేష్ గారి సారథ్యంలో కార్యకర్తల సంక్షేమమే లక్ష్యంగా చేపట్టిన ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఈరోజు నుంచి రాష్ట్ర వ్యాప్తంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు చెప్పారు,టీడీపీ శ్రేణులకు సభ్యత్వం ఎంతగానో ఉపయోగపడుతుందని, నూతన సభ్యత్వ విధానంలో రూ. 100 లు చెల్లించి, సభ్యత్వం చేసుకున్న వారికి ప్రమాద భీమా రూ. 5 లక్షల రూపాయలు వర్తిస్తుందన్నారు. గతంలో ఉన్న బీమా పరిహారాన్ని రూ. 2 లక్షల నుంచి రూ. 5 లక్షల వరకు పెంచడం జరిగిందని.నియోజకవర్గంలోని టీడీపీ కార్యకర్తలకు, అభిమానులకు, సానుభూతి పరులకు పార్టీ సభత్వ నమోదు పై అవగాహన కల్పించి గతంలో జరిగిన నమోదు కంటే అత్యధికంగా పార్టీ సభ్యత్వ నమోదు చేయించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అద్దంకి పట్టణ,ఐదు మండలాల పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, క్లస్టర్, యూనిట్ ఇన్చార్జ్ లు, మరియు పార్టీ అనుబంధ విభాగాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

